31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 21 మార్చి 2026 పేజీలు : 8

## మహమ్మద్ ఇమ్రాన్‌కు సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 20 :** జగిత్యాల ముస్లిం సెంట్రల్ కమిటి ఎన్నికల కమిషనర్గా నియమితులైన సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఇమ్రాన్ను శుక్రవారం పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కాలేరు నాగేంద్ర, బడుగు మురళి, దుమాల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్ద పీట

**-ఎస్సీ, ఎస్టీ సంక్షేమానికి రూ.19,721 కోట్లు**

**-దివ్యాంగుల వివాహాలకు రూ.2 లక్షల నగదు ప్రోత్సాహం**

**-రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 20 :** దళిత, గిరిజన, అట్టడుగు వర్గాల సాధికారతను కేంద్రబిందువుగాచేసుకునిరాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దూరదృష్టి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమర్థ నాయకత్వంలో రూపొందిన 2026-27 బడ్జెట్ సమగ్రా భివృద్ధికి మార్గదర్శిగా నిలుస్తుందని మంత్రి అడ్లూరి లక్ష్మన్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం బడ్జెట్ ప్రకటించిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మంత్రి మాట్లాడారు. ఇది కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ప్రతిపాదించిన సామాజిక న్యాయం, సమాన అవకాశాల లక్ష్యాలను ప్రతిబింబించే బడ్జెట్‌గా ఆయన అభివర్ణించారు. షెడ్యూల్డ్ కులాలకు రూ. 11,784 కోట్లు, షెడ్యూల్డ్ తెగలకు రూ. 7,935 కోట్లు కలిపి మొత్తం రూ. 19,721 కోట్ల భారీ కేటాయింపులు చేయడం ద్వారా అట్టడుగు వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ వద్ద ఆధునిక సదుపా యాలతో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాలెడ్జ్ టవర్ నిర్మాణం చేపడుతు న్నామని, అలాగే కాచిగూడ మౌళి అడ్డ వద్ద బాబు జగ్జీవన్ రామ్ కళాశాల విద్యార్థి వసతి భవన్ ను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కేంద్రాల్లో దళిత విద్యార్థులకు అత్యున్నత స్థాయి కోచింగ్ అందించి సివిల్స్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధించేలా ప్రత్యేక కార్యాచరణ చేగెపట్టిన ట్లు, రాష్ట్రవ్యాప్తంగా దళిత సామాజిక మౌలిక వసతుల అభివృద్ధికి రూ. 368 కోట్ల 27 లక్షల వ్యయంతో 910 ఎస్సీ కమ్యూనిటీ హాళ్లు, అంబేద్కర్ భవనాలు, విగ్రహాలుమంజూరు చేయడం జరిగిందని వెల్లడించారు. దివ్యాంగుల వివాహాలను ప్రోత్సహిస్తూ రూ. 2 లక్షల నగదు కానుక అందించడం ప్రభుత్వం సామాజిక బాధ్యత ను చాటినట్లు స్పష్టం చేశారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రూపకల్పన చేసి రూ. 4,000 కోట్లు ప్రతిపాదించ డం ఈ బడ్జెట్ ప్రత్యేకతగా పేర్కొన్నా రు. అలాగే చేయూత పథకం కింద అర్హులైన వారికి 2 లక్షల కొత్త పెన్షన్లు మంజూరు చేస్తూ రూ. 14,861 కోట్లు కేటాయించడం ప్రజల జీవన భద్రతకు ముందడుగన్నారు. విద్యా రంగంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లో ప్రీ-ప్రైమరీ నుంచి 12వ తరగతి వరకు 1,500 మంది విద్యార్థులకు ఉచిత విద్య అందించేందుకు రూ. 500 కోట్లు ప్రతిపాదించినట్లు, విద్యార్థుల పోషణ కోసం కొత్తగా అల్పాహారం పథకాన్ని ప్రవేశపెట్టి, వారానికి మూడు రోజులు పాలు, మిగతారోజులు రాగి జావ అందిం చేందుకు రూ. 800 కోట్లు కేటాయిం చడంజరిగిందన్నారు. ఆరోగ్య రంగం లో 23.50 లక్షల మందికి నగదు రహిత ఆరోగ్య భద్రత పథకం ప్రవేశపెట్టడం గొప్ప విషయమని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులు, పెన్షనర్ల భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ప్రమాద బీమా పథకం కింద ప్రమాద మరణం సంభవించిన ట్లయితే రూ. 1.20 కోట్లు, టర్మ్ ఇన్సూరెన్స్ కింద 10లక్షలు, విమాన ప్రమాదంలో అదనంగా రూ. 2 కోట్ల కవరేజ్ లభించేలా రూపకల్పన చేయడం జరిగిందని . ఈ పథకం ద్వారా 7.57 లక్షల ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ఈ రెండు పథకాల కోసం రూ. 1,056 కోట్లు ప్రతిపాదించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ కాలంలో అధిక వడ్డీతో తీసుకున్న రుణాలను పునర్వ్యవస్థీకరించి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క కీలక పాత్ర పోషించారని మంత్రి కొనియాడారు. ఈ బడ్జెట్ కేవలం లెక్కల పత్రం కాకుండా సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, సంక్షేమం కలగలి పిన అభివృద్ధి దిశగా తెలంగాణ ను ముందుకు నడిపించే కార్యాచరణ ప్రణాళికగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నా రు.

## శ్రద్ధగా చదవాలి.. ఉన్నత స్థానాల్లో స్థిరపడాలి

**కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**మండేపల్లి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఆకస్మిక తనిఖీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 20 :** విద్యార్థులు నిత్యం శ్రద్ధగా చదవాలని, ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా ఉపాధ్యాయుల, సిబ్బంది హాజరు రిజిస్టర్, కిచెన్, స్టోర్ రూం పరిశీలించారు. స్టోర్ రూమ్ లో సరుకుల నాణ్యత తనిఖీ చేశారు. మెనూ చార్ట్ పరిశీలించి.. ఆహార పదార్థాలను పరిశీలించారు. హాస్టల్ ఆవరణలో పలు అభివృద్ధి పనుల పురోగతి పై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లా డుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. పదో తరగతి విద్యార్థులను పరీక్షల మధ్య విరామ సమయం సద్విని యోగం చేసుకోవాలని పిలు పు నిచ్చారు. శ్రద్ధగా అన్ని పాఠ్యాంశాలు మరోసారి చదవాలని, సమాధానాలు రాయాలని సూచించారు. మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్ట్ లలో పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు.

## బడ్జెట్‌లో జర్నలిస్టులకు మొండి చెయ్యి

**-జర్నలిస్టుల పట్ల వివక్ష తగదు**

**-టీడబ్ల్యూజేఎఫ్ నేత మామిడి సోమయ్య**



**హైదరాబాద్, మార్చి 20:** రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి కేటాయింపులు చేయకుండా మొండి చేయి చూపిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు పెద్ద ఎత్తున బడ్జెట్ కేటాయింపులు చేసిన ప్రభుత్వం జర్నలిస్టులకు సంబంధించి ఎటువంటి ప్రస్తావన చేయకపోవడం, నిధులు కేటాయించకపోవడం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. గత రెండేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులను విస్మరించిందని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ ను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటిదాకా చిన్న మధ్యతర పత్రికలకు ఇచ్చిన అడ్వర్టైజ్మెంట్ల బిల్లులు కూడా చెల్లించకపోవడం విచారకరమని అదే విధంగా మీడియా అకాడమీకి బడ్జెట్లో ఏమి చెప్పలేదని ఆయన తెలిపారు. బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా జర్నలిస్టుల సంక్షేమ కార్యక్రమాలను ఎలా అమలు చేస్తారని, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సంక్షేమ కార్యక్రమాల అంశాలేమీ చెప్పలేదని అన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత జర్నలిస్టులకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వలేదని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు ఇచ్చే ఆర్థిక సహాయం పెంచాలని ఇళ్ల స్థలాలు కేటాయించాలని హెల్త్ కార్డులు ఇవ్వాలని గత రెండేళ్లుగా తాము ప్రభుత్వాన్ని పదేపదే కోరుతున్నప్పటికీ ప్రభుత్వం తమ డిమాండ్లను పెడచెవిన పెడుతూ జర్నలిస్టులను నిర్లక్ష్యం చేస్తుందని ధ్వజమెత్తారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ఈ బడ్జెట్ పై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను

-2లో

## బడ్జెట్ అంచనా వాస్తవికతకు దూరం

**-మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 20 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026-27 సంవత్సరం వార్షిక బడ్జెట్ వాస్తవి కత కు దూరం ఉందని మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ ఆరోపించారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ రైతురుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని, రైతు భరోసా కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సాగునీటి ప్రాజెక్టు ల నిర్మాణం పై, అభివృద్ధి పై ప్రభుత్వ చిత్త శుద్ధి కొరవడినట్లు స్పష్టమైందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం వైఫల్యం ఈ బడ్జెట్ తో బయట పడిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్ లో గ్రామీణ అభివృద్ధికై కేటాయించిన నిధుల కొరత బడ్జెట్ డొల్లతనం, ప్రభుత్వ పనితీరును తేటతెల్లం చేస్తున్నాయని, విద్యా, వైద్యం, ఉద్యోగ, ఉపాధి, గ్రామీణ, రైతు ఇలా అన్ని వర్గాలను మభ్య పెట్టేలా అంకెల గారడీ తో బడ్జెట్ ప్రవేశ పెట్టారని వసంత ఆరోపించారు. అసలు ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక పరిస్థితికీ, ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కు పొంతన లేకుండా పోయిందని విమర్శించారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట

**-సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

**- విద్యా రంగానికి రూ.26,674 కోట్ల భారీ కేటాయింపు**



**చురకలు, విలేఖరి,ముస్తాబాద్, మార్చ్ 20 :** రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి ప్రాధాన్యతనిస్తూ కీలక నిర్ణయాలు తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మీరిదొడ్డి భాను కృతజ్ఞతలు తెలిపారు.ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ప్రవేశపెట్టడం, డిప్లమా మరియు ఐటీఐ విద్యార్థులకు ప్రతినెల రూ.2000 స్కాలర్షిప్ ప్రకటించడం వంటి నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడతాయని అన్నారు.అదేవిధంగా, రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ.26,674 కోట్లు కేటాయించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రముఖ విద్యాసంస్థ అయిన ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి రూ.1000 కోట్లు కేటాయించడం విద్యా మౌలిక వసతుల మెరుగుదలకు దోహదం చేస్తుందని తెలిపారు.ఇంకా, యువత అభివృద్ధి కోసం 'రాజీవ్ యువ వికాసం' పథకానికి రూ.6000 కోట్లు కేటాయించడం యువతకు ఉపాధి అవకాశాలను పెంచే దిశగా కీలక అడుగని భాను అభిప్రాయపడ్డారు.విద్యార్థులు, యువత సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం అని, ఇలాంటి ప్రజా హిత నిర్ణయాలు కొనసాగించాలని ఆయన కోరారు.

## గ్రామ సమస్యలపై కలెక్టర్‌కు వినతిపత్రం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 20 :** పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఎలుకల పల్లి గ్రామం గ్రామంలోని ప్రధాన సమస్యలపై కలెక్టర్ కు గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి మాట్లాడుతూ గ్రామంలో ప్రజలుఎదుర్కొంటున్నటువంటి ప్రధాన సమస్యలపై గ్రామ ప్రజల పక్షాన సర్పంచ్ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ను కలిసి గ్రామంలో ఉన్నటువంటి మేజర్ సమస్యలను కలెక్టర్ కు విన్నవించి మా గ్రామం అభివృద్ధి జరగాలంటే మా గ్రామానికి ప్రత్యేక నిధులు కేటాయించి మా గ్రామం అభివృద్ధి చెందేలా, చెందడానికి మా గ్రామానికి నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగిందని గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎరుకల అంజి, మాజీ సర్పంచ్ చిటబోయిన రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో నూతన విశ్రాంతి గదిని ప్రారంభించిన సీపీ

**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, మార్చి 20 :** పోలీస్ సిబ్బంది సంక్షేమం , పనితీరును మెరుగుపరిచే లక్ష్యంతో, కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం శుక్రవారంనాడు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా నిర్మించిన విశ్రాంతి గదిని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నిరంతరం విధుల్లో ఉండే పోలీస్ సిబ్బందికి మానసిక ప్రశాంతత, శారీరక విశ్రాంతి ఎంతో అవసరమని పేర్కొన్నారు. సిబ్బంది ఆరోగ్యం, సౌకర్యాల విషయంలో రాజీ పడబోమని,మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడుతుందని





ఆశాభావం వ్యక్తం చేశారు.అన్ని పోలీస్ స్టేషన్లలో మౌలిక సదుపాయాలను ఆధునీకరించి, సిబ్బందికి మెరుగైన పని వాతావరణాన్ని కల్పించడానికి విభాగం కట్టుబడి ఉందని సీపీ తెలిపారు. తగిన విశ్రాంతి పొందిన అధికారులు అత్యవసర సమయాల్లో,ప్రజలకు సేవ చేయడంలో మరింత చురుగ్గా, సమర్థవంతంగా పనిచేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ సోహం సునీల్ ,రూరల్ ఏసీపీ విజయకుమార్ ,ట్రాఫిక్ ఏసీపీ వెంకటస్వామి,రూరల్ ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తో పాటు ఎస్సై నరేష్ , లతో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తాం




**మంథని, మార్చ్ 20:** పార్టీపరంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తామని నూతనంగా నియామకమైన పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్ పేర్కొన్నారు. శుక్రవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో ఆయన పాత్రికేయుల సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... డిసిసి అధికార ప్రతినిధిగా నియమించినందుకు తెలంగాణ ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు, పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్కన్ సింగ్ లకు రాజేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని ప్రజల్లోకి బలోపేతంకు చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేస్తారని వివరించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కార్యకర్తల కోసం వారి సంక్షేమం కోసం సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ప్రజల్ని సమన్వయపరచుకుంటూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేలా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజల సహకారంతో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతామని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో అడవి సోమన్ పల్లి సర్పంచ్ గట్టు దామోదర్, ఐ ఎన్ టి యు సి నాయకులు పెరవేన లింగయ్య, నాయకులు వేల్పుల రాజు, టి. రాజు, ఎస్సీ సెల్ నాయకులు రాకేష్, మంథని శ్రీనివాస్, వార్డు సభ్యులు రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గాలో ఏర్పాట్లను పరిశీలించిన చైర్ పర్సన్ రొంటాల సుహాసిని

**చురకలు విలేఖరి,హుజురాబాద్, మార్చి, 20 :** రంజాన్ పండుగ సందర్భంగా హుజురాబాద్ పట్టణం లోని ఈద్గాలో జరుగుతున్న ఏర్పాట్ల ను శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని పరిశీలించారు,ముస్లిం సోదరులు ప్రార్థన చేసుకునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లను పూర్తి చేయాల ని మున్సిపల్ తరపున అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను



సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మరియు మున్సిపల్ కమిషనర్ కు శాలువాకప్పి పుష్పగుచ్చంతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,జామే మస్జిద్ ఈద్గా ఒ ఖబరస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్, మేనేజర్. భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ .కిరణ్,మస్జిద్ కమిటీ సభ్యులు మహమ్మద్ ఫయాజుద్దీన్,మహమ్మద్ రియాసత్ అలీ,జవాన్ సుధీర్,ముస్లిం నాయకులు ఉల్ఫాత్,అబిద్ పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో జర్నలిస్టులకు మొండి చెయ్యి

**మొదటి పేజీ తరువాయి....** సమాజం దృష్టికి తీసుకుపోతున్న మీడియా పట్ల పాలకులు పూర్తి నిర్లక్ష్యం వహించడం సహించరానిదని, తక్షణమే జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల నిరసన తెలియజేయాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు.

### కందుగులలో
# ప్రపంచ నీటి దినోత్సవం

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 20:** హుజురాబాద్ మండలం కందుగులలో బాలవికాస సంస్థ ఆధ్వ ర్యంలో శుక్రవారం ప్రపంచ నీటి దినోత్స వం నిర్వహించారు. కందుగుల జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. నీటిని పొదుపుగా వాడుకోవాలని నీటి నిల్వలను పెంచుకో వాలని నీటిని వృధా చేయకూడదని ఈ సందర్భంగా భక్తులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పు మహేష్ మాట్లాడుతూ నీటిని వృధా చే యకుండా ప్రతి ఒక్కరూ పొదుపుగా వా డుకోవాలని అలాగే గ్రామంలో ఎక్కడైనా లీకేజీ ఉంటే వాటిని నేను సరి చేస్తానని నీటి నిల్వలను పెంచే కార్యక్రమాలను చేపడతానని చెప్పారు.

# సమస్యల పరిష్కారానికి ఆశ వర్కర్ల ఆందోళన

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి**
**-ఓఎస్డీ హామీతో ఆందోళన విరమణ**



**చురకలు విలేకరి, ధర్మపురి, మార్చి 20 :** ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఎమ్మెల్యే కార్యాలయాన్ని ముట్టడించి నిరసన తెలిపారు. 20 సంవత్సరాలుగా ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అందించడం లేదని 18000 వేలు ప్రభుత్వం కనీస వేతనం ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా 50లక్షల ఇన్సూరెన్స్ ప్రకటించి పిఆర్సిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలను పరిష్కరించాలని లేనియెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సుమారు గంటకు పైగా ఆందోళన చేపట్టారు. మంత్రి వ్యక్తిగత సహాయకులు ఓఎస్డి తో ఫోన్ లో మాట్లాడించి సమస్యలు పరిష్కారం చేస్తామని హామీతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షురాలు సులోచన, ఆశ వర్కర్లు లత, మమత, దివ్య, మామిడిపల్లి జ్యోతి, ప్రేమలత, యశోద, పద్మ, లక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# వయోధికులకు టాస్క్ ఆసరా

**-సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్**

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 20 :** సీనియర్ సిటిజెన్లకు (వయో వృద్ధులు )తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని, రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు ఆధ్వర్యంలో రాష్ట్రములోని అన్ని జిల్లాల్లో పిల్లలనిరాధరణకు గురవుతున్న వృద్ధ తల్లి దండ్రుల సమస్యల పరిష్కారం కు కృషి చేస్తున్నామని టాస్క రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజెన్స్ కౌన్సిలింగ్ కేంద్రంలో వయోధి కుల సంరక్షణ, పోషణ చట్టం పై వివిధ సంఘాల ప్రతినిధులకు టాస్క జిల్లాశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో టాస్క జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు 71వ జన్మదిన వేడుకలు, తమిళ్ కల్చరల్ యూనివర్సిటీ వారి గౌరవ డాక్టరేట్ అవార్డు పొందిన జగిత్యాల నేతాజీ వృత్తి విద్యా కళాశాల అధినేత సింగం భాస్కర్ ను ఘనంగా సన్మానించారు. వయోధి కులకు వ్యాధుల నివారణకు ఆరోగ్య శిభిరం నిర్వహించి దినసరి ఆహార ప్రణాళికపై ప్రముఖ న్యూట్రిషియన్ నిపుణులు మీనారావు, హెల్త్ కన్సల్టెంట్ బద్ది పవిత్రలచే అవగాహన కల్పించి, హెల్త్ చెకప్ లు చేయించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, పెన్షనర్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సి. హన్మంత్ రెడ్డి, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్, రాష్ట్ర నేత పూసాల అశోక్ రావు, సీనియర్ సిటిజెన్స్ జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గానైజింగ్ కార్యదర్శి కొయ్యడ సత్యనారాయణ, ఎం. డి. యాకూబ్, జగిత్యాల పట్టణ కార్యదర్శి సింగం భాస్కర్, ధర్మపురి నియోజకవర్గం అధ్యక్షులు కండ్లె గంగాధర్, బుగ్గారం కార్యదర్శి దుబ్బేష్, బీసీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గంగము జలజ, యువజన సంఘాల జేఏసి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దొనూరి భూమాచారి, డాక్టర్ సింగం భాస్కర్, కుంటాల కిషన్, నలువాల హన్మాండ్లు, ఆలిశెట్టి నారాయణ, జగదీశ్వర్ రావు, బ్రహ్మయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డాక్టర్ సింగం భాస్కర్‌కు సన్మానం



**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 20 :** అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కిన జగిత్యాల పట్టణ నేతాజీ కళాశాల అధినేత సింగం భాస్కర్‌ను టీబీసీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో వివిధ సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో డాక్టరేట్ పొందిన సింగం బాస్కర్‌ను టీ బీసీ జేఏసీ, సీనియర్ సిటిజెన్స్, పెన్షనర్స్, సంఘాలు సన్మానించాయి. ఈ సందర్బం గా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ గత 38ఏళ్ళు గా విద్యారంగం లో భాస్కర్ విశిష్ట సేవలు అందించాడని, అనేక మంది నేతాజీ కళాశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో స్థిరపడ్డారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో టీ బిసీ జేఏ సీ జిల్లా అధ్యక్షులు కొండా లక్ష్మణ్, మహిళా సంఘము అధ్యక్షురా లు గంగము జలజ, సీనియర్ సిటిజెన్స్ నేతలు గౌరిశెట్టి విశ్వనాతం, పి. సి. హన్మంత్ రెడ్డి, అశోక్ రావు, సింగం గంగాధర్, వెళముల ప్రకాష్ రావు, పెన్షనర్స్ నేతలు వీరా రెడ్డి, గంగాధర్, ఉమ్మడి జిల్లా యువజన జేఏ సీ అధ్యక్షులు దొనూరి భూమాచారి, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో కూరగాయల విత్తనాల పంపిణీ



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,మార్చి 20 :** జగిత్యాల జిల్లా ధర్మపురి డివిజన్ పరిధిలో కూరగాయల సాగును ప్రోత్సహించే లక్ష్యంతో ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం వెల్గటూర్ మండల కేంద్రంలో విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి అర్చన ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా రైతులకు ఉచితంగా విత్తన కిట్లను అందజేశారు. నేషనల్ సీడ్ కార్పొరేషన్ లిమిటెడ్ సహకారంతో వెల్గటూర్ రైతు వేదికలో ఐదు రకాల టమోటా, మిర్చి, బెండకాయ, పాలకూర, తోటకూర విత్తనాల చిరుసంచులను రైతులకు పంపిణీ చేశారు. ప్రతి రైతు తన పెరట్లో లేదాపొలంలో కూరగా యలు సాగుచేసుకునేలా ప్రోత్సహించి, స్వయం సమృద్ధి సాధించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు, దీనిద్వార రైతులు ఆర్థికంగా ఎదిగే అవకాశం ఉందని, పోషకాహార భద్రత లభిస్తుందని అధికారులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని రైతులందరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండమీద కవిత, ఉపసర్పంచ్ గండ్ర ప్రతాప్ రావు, వార్డు సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి, నక్క సురేష్, ఎర్రోళ్ల దీపక్, వ్యవసాయాధికారి సాయి కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, ఉద్యాన విస్తరణ అధికారి వంశీకృష్ణ స్థానిక రైతులు పాల్గొన్నారు.



## 24న క్రీడా పాఠశాలల ఎంపికలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం మార్చి (20) :** రాష్ట్రంలోని హకీంపేట, హనుమకొండ, కరీంనగర్ మరియు ఆదిలాబాద్ జిల్లాలోని పాఠశాలలో 4వ తరగతి గాను క్రీడా పాఠశాలలో ప్రవేశాల కొరకు ఇబ్రహీంపట్నం మండల స్థాయిలో ఎంపికలు ఉంటాయని మండల విద్యాధికారి బండారి మధు శుక్రవారం తెలిపారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా స్థాయిలో ఎంపికలు ఉంటాయ్యన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లతోనీ మీటింగ్ ఏర్పాటు చేసి, ఎంపికలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. ఇదివరకే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న ఫారం తో పాటు వయసు ధృవీకరణ పత్రం తీసుకొని ఈనెల 24న ఉదయం 9 గంటల వరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు రిపోర్ట్ చేయగలరని మండల విద్యాధికారి తెలిపారు. మరిన్ని వివరాల కొరకు ఫిజికల్ డైరెక్టర్లు రాజు 9441183035,రవి 8919152676 నెంబర్లలో సంప్రదించలన్నారు. ఈ సమావేశంలో ఫిజికల్ డైరెక్టర్లు రాజు, రవి, అనిత, సరితలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు తోఫా కిట్ల పంపిణీ



**చురకలు విలేకరి,పెగడపల్లి,మార్చి 20 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని ముస్లింలకు శుక్రవారం పెగడపల్లి మండల తహసిల్దార్ కార్యాలయంలో తోఫా కిట్లను పంపిణీ చేశారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా పెగడపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 232 ముస్లిం కుటుంబాలకు మంజూరైన రంజాన్ తోఫా కిట్లను పెగడపల్లి మండల తహసిల్దార్ ఆనంద్ కుమార్ తో కలిసి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు శ్రీనివాస్, జమున జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాకలమల్లయ్య, చాట్లవిజయభాస్కర్, చెట్ల కిషన్, నంచర్ల, పెగడపల్లి గ్రామాల ఉప సర్పంచులు ఎడ్ల శ్యామ్ సుందర్ రెడ్డి, బత్తుల ప్రదీప్, మండల, కాంగ్రెస్ పార్టీ నాయకులు కడారి తిరుపతి, బండారి శ్రీనివాస్, ధనియాల సురేష్, మూల రాం రెడ్డి, నీరటి రాజ్ కుమార్, నీరటి రాజేందర్, తడగొండ కుమార్, విష్ణు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



**చురకలు విలేఖరి, పెగడపల్లి, మార్చి 20 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని మద్దులపల్లి గ్రామ క్రాస్ రోడ్డు వద్ద ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అడొనాయ్ ఫెల్లోషిప్ సెంటర్ (హైదరాబాద్) సహకారంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరైన 300 మందికి కంటి వైద్య నిపుణులు నల్లాల జయ - ప్రభాకర్ రావు, నల్లాల ఏంజెల్ రీనా, చక్రం డేనియల్ ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి, 140 మందికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. 90 మందికి పైగా కంటి ఆపరేషన్లను చేయాలని నిర్ధారించారు. వీరికి మంగళవారం ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని కంటి వైద్య నిపుణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి, ఆరవెల్లి, బతికేపల్లి గ్రామాల సర్పంచులు వెల్మ బలరాం రెడ్డి, ఉప్పులంచ భవాని - లక్ష్మణ్, ముంజ మహేశ్వరి - మధూకర్, సాంఘీక సేవ సంఘం అధ్యక్షులు మందిగం అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖకు సరిపోని కేటాయింపులు

**-పెండింగ్ బిల్లులు, పిఆర్సీ ప్రస్తావన లేకపోవడం విచారకరం**
**-ఉద్యోగుల ఆరోగ్య పథకం క్రింద ఉచిత వైద్యం స్వాగతిస్తున్నాం**
**-స్టేట్ టీచర్స్ యూనియన్ నాయకులు**




**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 20 :** జనాకర్షక పథకాలకే తప్ప ప్రస్తుత విద్యా వ్యవస్థను బాగు చేసే విధంగా విద్యారంగానికి కేటాయింపులు లేవని స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ అభిప్రాయపడింది. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఎస్టీయూ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు బైరం హరికిరణ్, పాలేపు శివరామకృష్ణ మాట్లాడుతూ 2026 - 27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ 3,24,234 కోట్ల బడ్జెట్ లో విద్య, మానవ వనరులకు కేటాయించింది 26,674 కోట్లు మాత్రమే.. ఇది మొత్తం బడ్జెట్లో 8.2 శాతం ఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఆహ్వానించదగినదే.. గత సంవత్సరం కంటే రూ 3,566 కోట్లు అదనంగా కేటాయించినప్పటికీ పెంచిన మొత్తం బ్రేక్ ఫాస్ట్, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు కోసమే సరిపోకపోవచ్చు. అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్నభోజనం నాణ్యత పెంపు గురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన లేదు. గత సంవత్సరం 7.58 శాతం కేటాయించగా, ఈ సంవత్సరం 8.22 శాతం కేటాయించారు. విద్యకు 15 శాతం కేటాయిస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టో లో పేర్కొన్న హామీ వరుసగా 3 వ సారి బడ్జెట్లో కూడా నెరవేరలేదు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షించి కనీసం 15 శాతం కేటాయించాలని ఎస్టియు డిమాండ్ చేసింది. ఉద్యోగుల ఆరోగ్య పథకానికి రూ 1056 కోట్లు కేటాయింపును స్వాగతిస్తూనే మరి పిఆర్సీ సంగతేంటి? అని ప్రశ్నించారు. ఉద్యోగుల ఆరోగ్య పథకానికి అయ్యే ఖర్చు మొత్తం రూ 1056 కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఉద్యోగులకు, పెన్షనర్ల కు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు డిజిటల్ హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్టేట్ టీచర్స్ యూనియన్ స్వాగతిస్తున్నదని అన్నారు.. తెలంగాణ రెండో పీఆర్సీ అమలు గురించి గానీ, అదనపు నిధుల కేటాయింపు గురించి గానీ బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం ఉద్యోగ, ఉపాధ్యాయులను నిరాశకు గురిచేసిందన్నారు. ఇప్పటికే పి.ఆర్సీ అమలు 33 నెలలు ఆలస్యమైందనీ , అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో మంచి పి.ఆర్సీ అమలు చేస్తామని మేనిఫెస్టో లో ఇచ్చిన హామీని 27 నెలలు గడుస్తున్నా నిలబెట్టుకోక పోవడం విచారకరమన్నాడు. పెండింగ్ డిఎలు, పెండింగ్ బిల్లులు, 2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు గురించి ప్రస్తావనే లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పి.ఆర్సీ, పెండింగ్ బిల్లులు, బకాయిల గురించి కూడా స్పష్టత ఇవ్వాలని ఎస్టియు జగిత్యాల జిల్లా శాఖ డిమాండ్ చేస్తున్నది.. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మచ్చ శంకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీర్ణంచ రవీందర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్ ఉన్నారు.

# జనాకర్షణే తప్ప వాస్తవికత లేని బడ్జెట్

**-విద్యకు సరిపోని కేటాయింపులు**
**-పెండింగ్ బిల్లులు, పిఆర్సీ ప్రస్తావన లేకపోవడం విచారకరం**
**-ఉద్యోగుల ఆరోగ్య పథకం క్రింద ఉచిత వైద్యం స్వాగతిస్తున్నాం**
**-టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు**

**చురకలు విలేకరి, జగిత్యాల, మార్చి 20 :** జనాకర్షక పథకాలకే తప్ప ప్రస్తుత వ్యవస్థను బాగుచేసే విధంగా విద్యారంగానికి కేటాయింపులు లేవని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్,అంబటి భుమేశ్వర్ అభిప్రాయపడ్డారు.2026 - 27 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ 3,24,234 కోట్ల బడ్జెట్లో విద్య, మానవ వనరులకు కేటాయించింది 26,674 కోట్లు మాత్రమే.ఇది మొత్తం బడ్జెట్లో 8.2%.ఉదయం అల్పాహారం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఆహ్వానించిందగిందే. గత సంవత్సరం కంటే రూ3,566 కోట్లు అదనంగా కేటాయించినప్పటికీ పెంచిన మొత్తం బ్రేక్ ఫాస్ట్,ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం విస్తరణ,తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు కోసమే సరిపోవచ్చు.అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల గురించి, మధ్యాహ్నభోజనం నాణ్యత పెంపు గురించి అదనపు నిధుల కేటాయింపు ప్రస్తావన లేదు. గత సంవత్సరం 7.58 శాతం కేటాయించగా, ఈ సంవత్సరం 8.22 శాతం కేటాయించారు. విద్యకు 15 శాతం కేటాయిస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్న హామీ వరుసగా 3వ బడ్జెట్లో కూడా నెరవేరలేదు.రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ను సమీక్షించి కనీసం 15 శాతం కేటాయించాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసిందన్నారు.ఉద్యోగుల ఆరోగ్య పథకానికి రూ 1056 కోట్లు కేటాయింపును స్వాగతిస్తున్నాం.మరి పిఆర్సీ సంగతేంటని, ఉద్యోగుల ఆరోగ్య పథకానికి అయ్యే ఖర్చు మొత్తం రూ 1056 కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఉద్యోగులకు,పెన్షనర్లకు వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు డిజిటల్ హెల్త్ కార్డులపై నగదు రహిత వైద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని టిఎస్ యుటిఎఫ్ స్వాగతించింది.అదే సందర్భంలో తెలంగాణ రెండో పీఆర్సీ అమలు గురించి గానీ,అదనపు నిధుల కేటాయింపు గురించి గానీ బడ్జెట్లో మాట మాత్రంగానైనా ప్రస్తావించక పోవడం ఉద్యోగ,ఉపాధ్యాయులను నిరాశకు గురిచేసింది.ఇప్పటికే పిఆర్సీ అమలు 33 నెలలు ఆలస్యమైంది. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో మంచి పిఆర్సీ అమలు చేస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని 27 నెలలు గడుస్తున్నా నిలబెట్టుకోకపోవడం విచారకరం.పెండింగ్ డిఎలు,పెండింగ్ బిల్లులు,2024 మార్చి నుండి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలు గురించి ప్రస్తావనే లేదు. రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సీ, పెండింగ్ బిల్లులు, బకాయిల గురించి కూడా స్పష్టత ఇవ్వాలని టిఎస్ యుటిఎఫ్ డిమాండ్ చేసింది.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్, మార్చి 20 :** మెట్‌పల్లి మండల గ్రామాల రైతులను దృష్టిలో ఉంచుకొని జగ్గసాగర్ గ్రామ కొండస్వామి ఆవరణలో మొక్కజొన్న కొనుగులు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలనీ శుక్ర వారం ఆయా గ్రామాల సర్పంచులం దరు కలిసి ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ మేరకు జగ్గాసాగర్ గ్రామాన్ని అనుకోని ఉన్న కొండ్రికర్ల,కోనరావుపేట, ఆత్మకూర్, ఆత్మనగర్, పెద్దాపూర్,రామాలచక్కపేట, మెట్లచిట్టాపూర్, రామారావుపల్లె, రంగరావుపేట, బండలింగాపూర్ గ్రామాల రైతులు తమ పండించిన పంట మొక్కజొన్న,పసుపు ను పట్టణా కొనుగులు కేంద్రాలకు తీసుకురావడం రైతులకు ఇబ్బందిగా ఉండడమే కాకుండా ముఖ్యంగా మొక్కజొన్నకు స్థలాలు లేక రోడ్డుకి ఇరువైపులా పోయడం తో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు.రైతుల సమస్యలను దృష్టిలో ఉంచుకోంజ్ వెంటనే అన్ని గ్రామాలకు అందుబాటు లో ఉన్న కొండస్వామి ఆవరణలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు.ఇందులో సర్పంచులు పుల్ల సాయి గౌడ్,మారు గంగారెడ్డి, గంట రాజేశ్వర్ మరియు సుంకేట గంగాధర్, సుమన్ ఉన్నారు.

## సోనాలి రకం పెరటి కోడి పిల్లల పంపిణీ



**చురకలు విలేఖరి,పెగడపల్లి,మార్చి 20 :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని స్వయం సహాయక సంఘ సభ్యులకు జ్యోతి మండల సమాఖ్య, సెర్ప్-జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ కార్యాలయంలో శుక్రవారం సోనాలి రకం పెరటి కోడి పిల్లలను పంపిణీ చేశారు. పెరటి కోళ్ల పెంపకానికి డిఎవై-ఎన్ఆర్ఎల్ఎం సిఐఎఫ్ నిధుల ద్వారా మంజూరైన 200 యూనిట్లకు సంబంధించిన సోనాలి రకం కోడి పిల్లలను స్వయం సహాయక సంఘ సభ్యులకు ఎపిఎం అంబాల రవి వర్మ తో కలిసి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ బుర్ర రాములు గౌడ్, పెగడపల్లి గ్రామ సర్పంచ్ ఒరుగల అరుణ - శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాట్ల భాస్కర్, జ్యోతి మండల సమాఖ్య అధ్యక్షురాలు ఉయ్యాల రూపకళ, సిసి లు గుర్రం తిరుపతి, పిట్టల స్వామి, మెరుగు శశికుమార్, తడగొండ యేసుమణి, ఎంఎస్ అకౌంటెంట్ ఉప్పుల రాములు, విఒఎ లు కవిత, తిరుపతమ్మ, విమల, రజిత పాల్గొన్నారు.

## పాత పెన్షన్ ప్రస్తావన లేకపోవడం విచారకరం



**చురకలు విలేఖరి,జగిత్యాల,మార్చి 20 :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్‌లో ప్రజా పాలన మానిఫెస్టో లో ఉద్యోగుల గురించిన మొట్టమొదటి అంశం అయిన పాత పెన్షన్ పెట్టిన ప్రస్తావన లేకపోవడం విచారకరం అని తెలంగాణ రాష్ట్ర కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మ్యాన పవన్ కుమార్ అన్నారు.దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లో ఉన్న రాష్ట్రంలలో మానిఫెస్టో లో పెట్టిన విధంగా పాత పెన్షన్ పునరుద్ధరణ జరుగుతుంటే ఇక్కడ కనీసం దాని గురించి ప్రస్తావన లేకపోవడం విచారకరం అని,ప్రభుత్వం మొత్తం బడ్జెట్ వ్యయాన్ని ?3,24,234 కోట్లుగా చూపినప్పటికీ, విద్యారంగానికి కేటాయించిన ?26,674 కోట్లు మొత్తం బడ్జెట్‌లో కేవలం 8.23% మాత్రమేనని వరుసగా మూడవ బడ్జెట్ లో కూడా మానిఫెస్టో లో హామీ ఇచ్చిన 15% నిధులను విద్యాశాఖకు కేటాయించడంలో ప్రభుత్వం విఫలమైందని,ముప్పై మూడు నెలలు గడుస్తున్న పి ఆర్ సి గూర్చి, పెండింగ్ డి ఏ బకాయిల గురించి బడ్జెట్ లో కేటాయింపులు లేవని వీటి గురించి రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.

## వ్యాధి నివారణ టీకాల ఆకస్మిక తనిఖీ



**చురకలు విలేకరి,మెట్‌పల్లి రూరల్,మార్చి 20 :** మెట్‌పల్లి మండలం చింతలపేట గ్రామంలో పశువైద్య,సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని శుక్రవారం అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ భోనగిరి నరేష్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.ఈ మేరకుటీకాలు,టాగ్స్,ఆన్లైన్ అప్లోడింగ్ వివరాలపై ఆరా తీసి ఈ టీకాల కార్యక్రమం ఏప్రిల్ 9 వరకు కొనసాగుతుందని,ప్రభుత్వం ఉచితంగా అందజేసే ఈ టీకాలను పశుపోషకులు తప్పనిసరిగా పశువులకు వేయించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ కొమ్మెర మనీషా పటేల్,సర్పంచ్ తొట్ల చిన్నయ్య, ఉపసర్పంచ్ బోత్కూరి లింగారెడ్డి,పశువైద్య సహాయక సిబ్బంది రమాదేవి,ఆఫీస్ సబార్డినేట్ చిరంజన్,మోహన్ పాడిరైతులు పాల్గొన్నారు.

# బొప్పాపూర్‌లో 22,23,24 తేదీల్లో రేణుక ఎల్లమ్మ సిద్ధోగం



చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 20 : ఎల్లారెడ్డిపేట మండలం బొప్పాపూర్ గ్రామంలో ఈనెల 22,23, 24 తేదీల్లో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ సిద్ధోగం పెద్ద ఎత్తున నిర్వహించ తలపెట్టినట్లు స్థానిక గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు.శుక్రవారం శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని డప్పు చప్పులతో మాల అంబేద్కర్ సంక్షేమ సంఘం వారు ఎదుర్కొని సంఘ భవనంలో రేణుక ఎల్లమ్మ తల్లికి మంగళారతులతో పూజించి,ఒడిబియ్యం పోసి,రేణుక ఎల్లమ్మ సిద్ధోగం ఘనంగా జరిపించాలని,ఎల్లమ్మ తల్లి యొక్క దీవెనలను సంఘ సభ్యులు అందరిపైనా ,గ్రామస్తులపైన,గ్రామంలో పాడి పంటలు పుష్కలంగా పండాలని రేణుక ఎల్లమ్మతల్లి దీవెనలు సంఘ సభ్యులపై ఉండాలని వేడుకుని పదివేల16 రూపాయలు విరాళంగా అందజేశారు ఈ కార్యక్రమంలో మాల అంబేద్కర్ సంక్షేమసంఘం అధ్యక్షులు నీరటి భాను, ఉపాధ్యక్షులు గడ్డం దేవరాజు, కార్యదర్శి నీరటి గోపాల్, క్యాషియర్ గడ్డం సత్యం, ముఖ్య సలహాదారులు బత్తుల నర్సింలు, సంఘ సభ్యులు బెస్త దేవచంద్రం, నీరటి మహేష్, ఏలూరి శ్రీనివాస్,పండుగ సత్యం,ఏలూరి కృష్ణ, గడ్డి నరేష్, గడ్డం కుమార్,గడ్డం రాకేష్, గడ్డం చిన్న రాములు, బత్తుల వినయ్, గడ్డం నరేష్, కొత్త ప్రసాద్ మరియు సంఘ సభ్యులు,మహిళలు పాల్గొన్నారు, గౌడ సంఘం సభ్యులు ముషికం కిషన్ గౌడ్, అతికం నరస గౌడ్,ముష్కం లక్ష్మీనారాయణ, ముష్కం అనిల్,ఉల్లి మహేష్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# రేపు ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**- శ్రీ సీతారామ సేవా సదన్ ఆధ్వర్యంలో**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 20 :** ఈనెల 22వ తేదీ ఆదివారం రోజున శ్రీ సీతారామ సేవా సదన్ మంథని ఆధ్వర్యంలో కిమ్స్ హాస్పిటల్స్ వారి సహకారంతో మెగా హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు కేవీఎల్ఎన్ హరిబాబు తెలిపారు. శుక్రవారం అని విలేకరులతో మాట్లాడుతూ శ్రీ సీతారామ సేవా సదన్ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు నారాయణ గురూజీ ఆదేశాల మేరకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఈ మెగాహెల్ప్ క్యాంపును ప్రారంభించను న్నారు. ఈ మెగా హెల్ప్ క్యాంపులో అని రంగాల్లో ప్రత్యేకత గాంచిన వైద్య నిపుణులు డాక్టర్ బి సాయి ఫణి చంద్ర, డాక్టర్ డిడ్డి హరి ప్రకాష్, డాక్టర్ విశాల్ కుమార్ చితికేశి, డాక్టర్ నవ వికాస్ జూకంటి అండ్ టీం, డాక్టర్ శ్రీ వర్ధన్ జాస్తి, డాక్టర్ శ్వేత పెండ్యాల, డాక్టర్ రోషన్ కుమార్ జైస్వాల్, డాక్టర్ నవ్య శ్రీ యనిగళ్ళ, డాక్టర్ గల్లా రఘు కిషోర్, డాక్టర్ వెలుగులేటి సాయి స్నేహిత లు పాల్గొననున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు స్థానికత వీధిలో గల శ్రీ సీతారామసేవాసదన్ వద్ద నిర్వహించనున్న ఈ ఉచిత మెగా క్యాంపును అందరూ సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ మెగాక్యాంపులో ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారామ సేవా సదన్ నిర్వాహకులు కొల్లారము శ్రీనివాస్,శ్రీరశీభపట్ల అంబరీష్,దుద్దిళ్ళ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# సన్ రైస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**-300 మందికి వైద్య పరీక్షలు**

**-50% మంది ప్రజలకు బిపి షుగర్లు ఉన్నట్టు వైద్య పరీక్షలో వెల్లడి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 20 :** ఎల్లారెడ్డిపేట మండలం దుమాల గ్రామపంచాయతీ ఆవరణలో కరీంనగర్ సన్రైస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరాన్ని స్థానిక సర్పంచ్ ఎస్ శరవిందు ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శరవిందు మాట్లాడుతూ కరీంనగర్ సన్రైస్ హాస్పిటల్ వారు అడగగానే దుమాల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. 300 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు సుమారు 50శాతం మందికి బీపీ షుగర్ లు ఉన్నట్లు వైద్య పరీక్షలో వెల్లడైనట్లు వైద్యులు ప్రకటించారు.వైద్య శిబిరంలో ఉప సర్పంచ్ విశాల్ వార్డు సభ్యులు స్వామి బాలయ్య ఆర్ఎంపీ వైద్యులు రవి శ్రీనివాసులున్నారు.



# ఘనంగా అల్విదా జుమా (శుక్రవారం)



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 20 :** కమాన్‌పూర్ మండలంలో ముస్లిం సోదరులు అల్విదా జుమా (శు క్రవారం) ప్రార్థనలు ఆయా మస్జిద్లో నిర్వహించారు. మండల కేంద్రంలోని మస్జిద్‌తో పాటు రొంపి కుంట,గుండారం గ్రామాల్లోని మస్జిద్లలో అల్విద జుమ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రంజాన్ నెలపు చివరి శు క్రవారం ను అల్విద జుమా అంటారు. ఆయా ఆయా మస్జిద్లలో మత గురువులు షోయబ్ ఆలం, ఫెరోజ్ ఆలం లు అల్విదా జుమా యొక్క విశిష్టతను వినిపించారు. రంజాన్ మాసపు వెళ్ళిపోతుండడంతో బాధతో ప్రార్థనలు చేశారు.పవిత్ర మాసం పోవడం పట్ల ముస్లింలకు బాధ కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రఫీక్ అహ్మద్ ఖాన్, షౌకత్ ఖాన్, ఉప సర్పంచ్ రఫిక్ సోహెల్, మెహరాజ్ ఖాన్,లల్లు,మతిన్ ఖాన్, ఇజాజ్ ఖాన్, అల్ఫాన్ ఖాన్, జలీల్, తదితరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# రాజిరెడ్డి కుటుంబ సభ్యులతో సెల్ ఫోన్లో మాట్లాడిన బండి సంజయ్

**-నేను ఉన్న..,,,,బాధపడొద్దు.ధైర్యంగా ఉండాలి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మార్చి 20 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు చందుపట్ల రాజిరెడ్డి గుండెపోటు తో తేది 17-03- 2026 మంగళవారం రాత్రి ఓంటి గంట ప్రాంతంలో మరణించారు.ఈ విషయాన్ని తెలుసుకున్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శుక్రవారం ఢిల్లీ నుండి ఫోన్లో రాజిరెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి మనో ధైర్యాన్ని కల్పించారు.నేనున్నా బాధపడొద్దు ధైర్యంగా ఉండాలని రాజిరెడ్డి కూతురు స్వాతికారెడ్డి కుమారుడు అక్షిత్ రెడ్డిలతో మాట్లాడారు ఢిల్లీ నుండి రాగానే ఇంటికి వచ్చి మిమ్మల్ని కలుస్తానని పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

**-పార్టీ పటిష్టతకు కృషి**

**-ప్రభుత్వ విప్ విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 20 :** ప్రభుత్వవిప్‌గా నియమించినందుకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసారు.శుక్రవారం హైదరాబాదులో కలిసి తనపై నమ్మకం ఉంచి విప్ పదవి కట్టబెట్టినందుకు ముఖ్యమంత్రిని శాలువా వేసి సత్కరించారు.తన నియామకానికి సహకరించిన పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు మంత్రుల కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీ పటిష్టతకు తనవంతు చేస్తానని తెలియజేశారు.

# తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ పై ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు గులాం అహ్మద్ అభిప్రాయం

**-పేద ప్రజల కష్టాలు తీర్చేలా ఈబడ్జెట్ లేదు..మైనార్టీ సంక్షేమం ఆచరణలో అమలు చేయాలి**

**-ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్**



**చురకలు ప్రతినిధి, కరీంనగర్, మార్చ్ 20 :** 2026 – 2027 సంవత్సర రాష్ట్ర వార్షిక బడ్జెట్ పేద ప్రజల కష్టాలు తీర్చేలా కనిపించడం లేదు..ప్రతి రంగానికి ప్రతి వర్గానికి ఇబ్బందిగా ఉంది. 6గ్యారంటీలతోపాటు ఎన్నికల హామీల అమలు ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి నెలకొంది. పేద ప్రజల కష్టాలు పైన ధ్యాస లేకుండా ఆటో డ్రైవర్ నుంచి మొదలుకొని అన్నదాత దాకా అందరికీ భారంగా ఈబడ్జెట్ నిరాశ జనకంగా ఉంది. ఆకాశం నుంచి పాతాళానికి బడ్జెట్ పడిపోయింది. మహిళలు, వృద్ధులకు, యువ, విద్యా రంగాలపై ఇచ్చిన హామీల పైన బడ్జెట్ లో శీతకన్ను ప్రదర్శనలా మారింది. మైనారిటీ సంక్షేమం కేవలం గత టిఆర్ఎస్ పార్టీ హయాంలో ఈ కాంగ్రెస్ పార్టీ పాలనలో కేవలం కాగితాల్లోనే వేలకోట్ల బడ్జెట్ గా మిగిలిపోతుంది. ఆచరణలో అమలు చేసినప్పుడే ప్రభుత్వానికి సార్ధకత వచ్చినట్లు అర్థం.

# యాదవ చారిటబుల్ ట్రస్ట్ సభ్యత్వ నమోదు

**-విద్యార్థి వసతి గృహానికి విరాళాల సేకరణ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 20 :** యాదవ చారిటబుల్ ట్రస్ట్ లో చేరే వారు ఈనెల 31లోపు సభ్యత్వ నమోదు చేసుకోవాలని యాదవ చారిటబుల్ ట్రస్ట్ నాయకులు తెలిపారు. అఖిల భారత యాదవ మహాసభ, యాదవ చారిటబుల్‌ట్రస్ట్ సంయుక్తంగా పెద్దపల్లి ట్రస్ట్ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంధనవేని రాజేందర్ యాదవ్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ ఆదేశాల మేరకు జిల్లాలోని మండల కమిటీలను రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ఏప్రిల్ 10 నుండి జిల్లాలో ఉన్న 13 మండలాలకు మండల కమిటీలను ఎంపిక చేస్తామని, సంఘ బలోపేతానికి కృషి చేసే నాయకత్వాన్ని గుర్తించి అవకాశం కల్పిస్తామన్నారు.మహిళ,యువత, యోప విభాగాలను కూడా నియమిస్తామని అన్నారు.యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మింపబడుతున్న యాదవ విద్యార్థి వసతిగృహానికి జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ రూ40 లక్షలు విరాళం ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.జిల్లాలో ఉన్న యాదవ వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు, ఎన్నారైలు, ఉద్యోగులు, అన్ని వర్గాల యాదవ కుల బాంధవులు భవన నిర్మాణానికి సహకరించి విరాళాలను అందించాలని కోరారు. యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత పది సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లాలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదలను ఆదుకుంటున్నామని అన్నారు. యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ లో ట్రస్టీ సభ్యత్వం తీసుకోదలచిన వారు ఈనెల 31లోపు పొందాలని విజ్ఞప్తి చేశారు. ట్రస్టీ సభ్యత్వం రూ 1,10,116, ట్రస్ట్ సభ్యత్వం రూ.10116 చెల్లించాలని పేర్కొన్నారు.సమావేశంలో నాయకులు చిలారపు పర్వతాలు యాదవ్, పెగడ రమేష్ యాదవ్, గొడుగు రాజ్ కుమార్ యాదవ్,వేల్పుల నాగరాజ్ యాదవ్, గుంపుల ఓదెలు యాదవ్, బత్తిని లక్ష్మణ యాదవ్, మారం వెంకటరమణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్ముల వల్లే సనాతన ధర్మం కాపాడబడుతుంది

**-స్త్రీ లేనిదే సృష్టే లేదు**
**-బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ**
**-వైభవంగా ప్రజ్ఞాన క్షేత్రంలో ఓమౌజయాః శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మార్చి 20 :** స్వామీజీ లాంటి పుణ్యాత్ముల మహాత్ముల వల్లే సనాతన ధర్మం కొన్ని లక్షల సంవత్సరాల నుంచి కాపాడబడుతుందని బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ అన్నారు, ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ శివారులోని ఓ మౌజయాః ప్రజ్ఞాన క్షేత్రంలో శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదిన మహోత్సవం సందర్భంగా లోక కళ్యాణార్థమై మహా గంగా మహా రుద్ర చండీ యజ్ఞం 24 గంటలు నిర్విరముగా జరిపారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఇలాంటి స్వామీజీ లాంటి పుణ్యాత్ములను కన్నది భారతదేశమన్నారు.సమాజమును ముందుకు నడపాలన్న రుగ్మతులు లేకుండా సంస్కరణలు పెంచాలన్న స్త్రీ పాత్ర కీలక మన్నారు. స్త్రీ లేనిది సమాజం లేదని ఈ సృష్టే లేదన్నారు, సమాజానికి తండ్రిని పిల్లలను పరిచయం చేసింది కూడా స్త్రీ అన్నారు, స్త్రీ అంటే గురువే అన్నారు.శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు శ్రీ ప్రభు వారి అనుగ్ర ప్రవచనం స్క్రీన్ ద్వారా లైవ్ లో చెప్పారు.మహా శక్తిపీఠం ఉత్సవ ఊరేగింపు శ్రీ ప్రభు పల్లకి సేవ పురుషార్థ పంచాంగ శ్రవణం భారతీయ సంస్కృతి సాంప్రదాయ కార్యక్రమాలు నగర సంకీర్తన దివ్య భజన అఖండ దీపారాధన కుంకుమార్చన భరతనాట్యం ప్రత్యేక హారతులు దివ్య సత్సంగం ప్రత్యేక ముద్ర ధ్యానం పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు . 18 సంవత్సరాలుగా నిర్విరామంగా యజ్ఞం, క్రమం తప్పకుండా ఈ ఉగాది మహోత్సవం నిర్వహిస్తూ కొన్ని లక్షల మందికి అన్నదానం చేస్తున్నామని గుర్తు చేశారు. , పాలక మండలి సభ్యులు, భక్తోమౌజయులు, వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు.



# అంతర్గాంలో ముస్లింలకు ఈద్-కా-తోఫా కిట్ల పంపిణీ

**-అంతర్గాం తహాశీల్దార్ తూము రవీందర్ పటేల్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (అంతర్గాం) మార్చి 20 :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గాం తహసిల్దార్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర ముస్లింలకు రంజాన్ పండుగ సందర్భంగా అందిస్తున్న ఈద్-కా-తోపా కిట్లను అంతర్గాం మండలం ముస్లిం సోదరులకు తోఫా కిట్లను అంతర్గాం తహాశీల్దార్ తూమూ రవీందర్ పటేల్ అందజేశారు.ఈ సందర్భంగా అంతర్గాం తహాశీల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో, నియమ నిష్టలతో ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు నిర్వహిస్తారని అంతర్గాం తహాశీల్దార్ తూమూ రవీందర్ పటేల్ తెలిపారు తెలిపారు.గ్రామంలోని ముస్లిం సోదరులకు ఏ సమస్య వచ్చినా తాము ఎల్లప్పుడూ అండగా నిలబడి పరిష్కరిస్తా మని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అంతర్గాం జామ మజీద్ అధ్యక్షులు తాజుద్దీన్, గోలివాడ మజీద్ ఏ రెహానా అధ్యక్షులు షరీఫ్ ఉద్దీన్, పొట్యాల యాకూబ్ అల్లి మసీదు అధ్యక్షులు షేక్ గౌస్ పాషా, కుందనపల్లి మజీద్ కమిటీ సభ్యులు, ఇతర గ్రామాల ముస్లింలు సంసోద్దీన్, జలీల్, రెవెన్యూ గ్రామ జిపిఓ లు పోచయ్య, మర్రి శంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## డీసీసీ సభ్యుడిగా పరమేశ్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (పెద్దపల్లి) మార్చి 20 :** టీపీసీసీ ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యుడిగా పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన సూత్రపు పరమేశ్‌ను నియామకమయ్యారు.టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ విడుదల చేసిన జిల్లా కార్యవర్గంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా చోటు దక్కింది.పరమేశ్ నియామకం పట్ల పలువురు కాంగ్రెస్ నాయకులు శుభా కాంక్షలు తెలిపారు.కాగా తన నియామకానికి సహకరించిన పెద్దపల్లి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయ రమణారావు,జిల్లా అధ్యక్షులు,రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌లకు పరమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.విప్ విజయ రమణారావు ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని పరమేష్ తెలిపారు.

## కవి సూచన మల్లయ్యకు సత్కారం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 20 :** ఉదయసాహితి సాహిత్య వికాస వేదిక ఆధ్వర్యంలో పెద్దపల్లి ట్రినిటీ డిగ్రీ కళాశాల సమావేశమందిరంలో పరాభవనామ సంవత్సర ఉగాది నూతన సంవత్సరం సందర్భంగా మార్చి 19 గురువారం రోజు సాయంత్రం సంస్థ అధ్యక్షుడు దాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన ఉగాది కవి సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమంలో సుమారు ముప్పై మంది కవులుకవయిత్రు లు తమ కవితాగానం చేశారు, పరాభవనామ సంవత్సరంపై కవితా గానం చేసిన రొంపికుంట గ్రామవాసి ప్రముఖ కవి రచయిత జర్నలిస్టు కూచన మల్లయ్య మహర్షికి మెమోంటొ ప్రశంసా పత్రం యిచ్చి శాలువతో సత్కరించి అభినందించారు.ఈకార్యక్రమంలో ఉదయసాహితి ప్రధాన కార్యదర్శి వెగ్గలం ఉష అభ్యుదయ రచయితల సంఘం రచయితలు వేల్పుల నారాయణ ఏలేశ్వరం వెంకటేశ్వర్లు కవులు రాకుమార తూము నర్సయ్య కనుకుంట్ల వెంకటేశ్వర్లు బ్రాహ్మండ్లపెల్లి రవిచంద్రాచారి బియ్యాని తిరుపతి మాచర్ల మల్లేష్ గుండురమణయ్య బాలసాని రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## జీవిత బీమా కుటుంబాల్లో ధీమా



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మార్చి 20 :** జీవిత బీమా తో కుటుంబాల్లో ధీమా ఉంటుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ డీజీఎం సతీష్ అన్నారు.భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం వెలిశాల గ్రామానికి చెందిన ఉల్లి శ్రీను అనారోగ్యంతో మరణించడం జరిగింది అందుకు గాను నామిని అయినా భార్యకి ఉల్లి సుజాత కి మండల ఎస్సై అమూల్య మేడం చేతుల మీదుగా చెక్కు ఇవ్వడం జరిగింది.ఉల్లి శ్రీనివాస్ ప్రీమియం 25073/-ప్రీమియం కట్టి రెండు నెలలకి మరణించడం జరిగింది.వారి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా 3,91,660/- బీమా మొత్తాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీజిఎం సతీష్ ఆర్ఎం వెంకట్ రాజం,బ్రాంచ్ మేనేజర్ బుర్ర అఖిల్ , ఎగ్జిక్యూటివ్ పుదారి శివప్రసాద్, మండల అధ్యక్షులు కోటగిరి సతీష్,గ్రామ సర్పంచ్ బొడ్డు తిరుపతి,ఉప సర్పంచ్ ఆఫజల్, వార్డ్ మెంబర్స్, డీఈవో సుమతి మేడం,బేతు రాజు,బుర్ర చిరంజీవి అల్లంల రాజు, రజిత, బ్రాంచ్ ఎగ్జిక్యూటివ్స్ మరియు సేల్స్ ఆఫీసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అసిస్టెంట్ పంగ రాజేశంకు డాక్టరేట్

**చురకలు విలేకరి,మెట్ పల్లి,మార్చి 20 :** మండలంలోని వెల్లుల్ల గ్రామంలో రెవెన్యూ విభాగంలో అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూనే, చదువుపై ఉన్న మక్కువతో ఉస్మానియా యూనివర్సిటీ నుండి బాటనీ (వృక్షశాస్త్రం) సబ్జెక్టులో డాక్టరేట్ పట్టా పొందిన పంగ రాజేశంను గ్రామ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. రాజేశం సాధించిన ఈ విజయం యువతకు స్ఫూర్తిదాయకమని వారు కొనియాడారు. ?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తొగిటి అంజయ్య, వెల్లుల్ల సర్పంచ్ గూడూరు తిరుపతి పాల్గొని



రాజేశంను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే, పరిశోధన రంగంలో పీహెచ్‌డీ పూర్తి చేయడం అసాధారణ విషయమని వారు ప్రశంసించారు. కృషి, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని రాజేశం నిరూపించారని అతిథులు పేర్కొన్నారు.ఈ సన్మాన కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ నారాయణ, ద్యావరిశెట్టి గోపి, రాకేష్, సులోచన,మరియు గ్రామస్తులు, మిత్రులు పాల్గొని రాజేశంకు శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రధాన అతిధులుగా మాజీ ఎంపీపీ తొగిటి అంజయ్య.గౌరవ అతిథిగా గ్రామ సర్పంచ్ గూడూరు తిరుపతి. ఉస్మానియా యూనివర్సిటీ బాటనీ విభాగంలో డాక్టరేట్ సాధించినందుకు ప్రత్యేక సన్మానం చేశారు.

# రైతు భరోసా పైన ఆశలు

**-మార్చి 22 నుంచి మొదటి విడత నిధుల విడుదల...?**
**-ఇబ్రహీంపట్నం మండలంలో 11515 మందికి రైతులు**
**కొత్తగా రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకునే వారికి 25 వరకు అవకాశం**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మార్చి (20) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుభరోసా నిధుల విడుదల ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం, యాసంగి సీజన్‌కు సంబంధించి రైతులకు పెట్టుబడి సాయం నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేయనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లను వ్యవసాయ శాఖ పూర్తి చేస్తోంది, రైతు ఉత్సవాల సందర్భంగా ఈ సాయం అందుతుంది.రైతు భరోసాను ఈ సారి సరికొత్త విధానంలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. ఈ మేరకు వ్యవసాయశాఖ కసరత్తు చేస్తున్నది.గతంలో ఎకరం భూమి ఉన్న రైతులతో మొదలుపెట్టి విడతల వారీగా పెట్టుబడి సాయాన్ని అన్నదాతల ఖాతాల్లో జమ చేసేవారు. దీంతో ఏడెనిమిది విడతల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యేది.దీని వల్ల సాయం అందడంలో చాలా మందికి ఆలస్యమయ్యేది. అంతేకాకుండా ఈ సీజన్ లో ఇప్పటి వరకు రైతుభరోసా ఇవ్వకపోవడంతో విపక్షాల నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్నాయి.పలు చోట్ల ఎమ్మెల్యేలను గ్రామాల్లో నిలదీయడంతోపాటు రైతు సంఘాల నుంచి ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతున్నది.వీటన్నింటినీ అధిగమించేలా ఈ సారి సరికొత్త విధానంలో రైతుభరోసా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. అర్హులైన ప్రతి రైతు ఖాతాలో ఒకేసారి తొలి ఎకరానికి సంబంధించి రూ. 6వేల పెట్టుబడి సాయాన్ని అదివారం మార్చి 22 నుండి జమ చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది.

**మూడు విడతల్లో పంపిణీ...**

రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని మొత్తం మూడు విడతల్లో పంపిణీ చేసేలా కసరత్తు చేస్తున్నారు. తొలి విడత పంపిణీ పూర్తయిన తర్వాత 20 రోజులకు రెండో విడత కింద రూ.2,650 కోట్లు, ఏప్రిల్ నెలాఖరుకు మూడో విడత నిధులు జమ చేయనున్నట్లు తెలిసింది. రాష్ట్రంలో ఐదెకరాల లోపు ఉన్న రైతులు 62.48 లక్షల మంది ఉన్నారు. వీరికి సాయం అందితే దాదాపు 90 శాతం పంపిణీ పూర్తయినట్లేనని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నది. దీంతో విపక్షాల నుంచి విమర్శలకు తావుండదని అంచనా వేస్తున్నది. కాగా, మూడు విడతల్లో కలిపి రాష్ట్రంలోని 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించిన రైతుల ఖాతాల్లోకి సుమారు రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ కానున్నాయి.

**కొత్త విధానం ఇలా....**

మొదటి విడతలో ఒక ఎకరం వరకు భూమి ఉన్న ప్రతి రైతుకూ నిధులు జమచేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. దీంట్లో ఎకరం కన్నా ఎక్కువ భూమి ఉన్న రైతుకూ లబ్ధి చేకూరనుంది. ఉదాహరణకు 5 ఎకరాల భూమి ఉన్న రైతుకు సైతం మొదటి విడతలో ఒక ఎకరానికి సంబంధించిన డబ్బులు జమ అవుతాయి. మిగతా 4 ఎకరాల భూమికి తర్వాత విడతల్లో ప్రభుత్వం జమచేస్తుంది.

**కొత్త దరఖాస్తులకు అవకాశం...**

ఇంత వరకు పెట్టుబడి సాయం పొందని రైతులు, ఫిబ్రవరి 28లోగా కొత్త పట్టాదార్ పాసు పుస్తకాలు పొందిన వారికి రైతు భరోసా కోసం ఈ నెల 25 లోగా దరఖాసు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వంకల్పించింది. అర్హులైన రైతులు రైతు భరోసా అప్లికేషన్ ఫారంతోపాటు తమ ఆధార్ కార్డ్, పట్టా పాస్ పుస్తకం, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లతో స్థానిక రైతు వేదికల వద్ద కానీ, వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు అందించాలని వ్యవసాయ శాఖ అధికారులు సుచించారు.

**రైతు బరోసాకు అర్హతలు ఇలా..**

రైతుభరోసా ప్రయోజనం పొందాలంటే రైతులు తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారై ఉండాలి. కనీస వయస్సు పద్దెనిమిదేళ్లు, సాగుకు యోగ్యమైన వ్యవసాయ భూమి ఉండి, ధరణి పోర్టల్ లో నమోదై ఉండాలి. సాగుకు యోగ్యం కాని (బీడు, రాళ్లు రప్పలు, కొండలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, కాల్వలు, వాణిజ్య సముదాయాలకు చెందిన భూములు) రైతు భరోసా పథకానికి అనర్హులు. ఇలాంటి భూములకు దరఖాస్తు చేసుకున్నా.. పెట్టుబడి సాయం అందదు. తప్పుడు పత్రాలతో, ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించేలా దరఖాస్తు చేసుకుంటే పెట్టుబడి సాయం అందకపోగా కఠిన చర్యలు తిసుకుంటారు.

**పెట్టుబడికీ అసరగా రైతు భరోసా నిధులు ఉపయెగం**

**ఎడిపెల్లి మురళి రైతు (వేములకుర్తి)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రైతు భరోసానిధులు ఎకరానికి 6 వేలు చిన్న సన్నకారు రైతు వ్యవసాయానికి ఉపయోగించే ఎరువులు విత్తనాల కోసం ఉపయోగపడతాయి సీజన్ ప్రారంభంలోనే పెట్టుబడి సహాయం క్రింద రైతు భరోసానిధులు విడుదల చేస్తే బాగుంటుంది.

**ఇబ్రహింపట్నం మండలం లో 11515 మంది రైతులకు రైతు బరోసా**
**ఆకు రాజ్ కుమార్ మండల వ్యవసాయ అధికారి ఇబ్రహీంపట్నం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా మార్చి 22 నుండి విడుదల చేస్తున్న రైతు భరోసాతో ఇబ్రహీంపట్నం మండలంలోని పక్కిర్ కొండాపూర్ 345,గోదుర్ 976,తిమ్మపుర్ 924,యామపుర్ 646,అమ్మక్కపెట్ 493,ఇబ్రహింపట్నం 1978,కేశాపుర్ 211,కోజన్ కోత్తుర్ 267,డబ్బ 818,ఎర్రపుర్ 238,కోమటికోండాపుర్ 671,వర్షకోండ 1285,బర్దిపుర్ 387,ఎర్దండి 823,ములరాంపుర్ 297,వేములకుర్తి 1100 మెత్తం 11515 మంది రైతులకు ముదువితల లో రైతు భరోసా నిధులు నేరుగా వారి ఖాతాలోకి జమ కానున్నాయి. ఇటీవల కొత్తగా రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులు మార్చి 25 వరకు సంబంధిత ఏఈఓ లను కలిసి భుమికీ సంబదిత పత్రాలు ఇచ్చి బరోసాకు కోసం నమోదు చేసుకొవాలి.



## వీణవంకలో ఎంపీ ఈటల జన్మదిన వేడుకలు



**చురకలు విలేఖరి వీణవంక మార్చి 20 :** వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ పార్టీ మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు సందర్భంగా బిజెపి నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ నేత ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేసిన నాయకుడు ఎంపీ ఈటల రాజేందర్ అని కొనియాడారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. పెద్ది మల్లారెడ్డి, ఎనగంటి శ్రీనివాస్ యాదవ్,గాలేటి జ్యోతి సురేందర్ రెడ్డి,పూదరి అనిల్ గౌడ్,మారుముళ్ళ కొమరయ్య మోటం వెంకటేష్, బొబ్బల విజయ్ రెడ్డి, రాజారాం,కొలిపాక శ్రీనివాస్,మారం తిరుపతిరెడ్డి, రాయిశెట్టి కుమార స్వామి, గడ్డం కుమారస్వామి,దాగు అశోక్ రెడ్డి, రఘువరన్,దాసారపు రాజు, దాసారపు అశోక్,బొడిపెల్లి విష్ణు,ఎట్టెపు మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వోసి అందించిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మార్చి 20 :** జగిత్యాల రూరల్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన నాగపురి సురేష్ గుండె సంబంధిత వ్యాధితో నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతుండగా ఈ విషయాన్ని గ్రామ నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ సీఎం సహాయనిధి నుండి రూ.2.50లక్షల ఎల్వోసి మంజూరు చేయించి శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు హైద్రాబాద్లో అందజేశారు. ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్కు సురేష్ కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాయికల్ మాజీ ఎంపీపీ సంధ్యరాణి సురేందర్ నాయక్ తదితరులున్నారు.

## వెల్గటూర్ నర్సరీని పరిశీలించిన పంచాయతీ పాలకవర్గం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మార్చి 20 :** జగిత్యాల జిల్లా మండల కేంద్రం వెల్గటూర్ రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన నర్సరీని స్థానిక గ్రామపంచాయతీ పాలకవర్గం శుక్రవారం సందర్శించి పరిశీలించారు. ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకొని , నర్సరీలోని మొక్కలు వాడిపో కుండా గ్రీన్ నెట్, నీటి సరఫరా క్రమం తప్పకుండా వినియోగించే చర్యలు చేపట్టాలని సూచించారు. ఏ ఒక్క మొక్క కూడా వాడిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండమీది కవిత, ఉపసర్పంచ్ గంద్ర ప్రతాప్ రావు, వార్డు సభ్యులు గుండాటి సందీప్ రెడ్డి, నక్క సురేష్, ఎర్రోళ్ల దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీపీకి శుభాకాంక్షలు తెలిపిన ముజహిద్ హుస్సేన్

**చురకలు విలేఖరి,హుజురాబాద్, మార్చి, 20 :** శుక్రవారం రోజు సాయంత్రం హుజరాబాద్ పట్టణములో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రంజాన్ ఇఫ్తార్ విందు సందర్భంగా హుజురాబాద్ ఏసిపి మాధవి కి మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఖర్జూర తినిపిస్తూ ఉగాది శుభాకాంక్షలు తో పాటు శనివారం రోజు ముస్లిం సోదరులు జరుపుకుంటున్న ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ పండుగ సందర్భంగా అందరూ ముస్లిం సోదరులకు ప్రత్యేక శు భాకాంక్షలు ఏసీపీ మాధవి తెలిపారు ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ మాధవి మాట్లాడుతూ



రంజాన్ పండుగ సందర్భంగా అందరూ కలిసి మెలిసి ప్రశాంతంగా జరుపుకోవాలని మనమందరం గంగా జమున తహసిప్ లాగా ఈద్-ఉల్-ఫితర్ పండుగ సందర్భంగా హిందూ ముస్లిం క్రైస్తవులు సిక్కులు అందరం అన్న తమ్ముల్లాగా కలిసిమెలిసి అన్ని పండుగలు జరుపుకోవాలని, అందరం కలిసి మెలిసి ఉన్నప్పుడే అంతట ప్రశాంతంగా ఉంటామని,ఎప్పుడు కూడా అన్నాతమ్ముల్లాగా కలిసి మెలిసి కొనసాగాలని,ఒకరి పండుగలకు మరొక్కరు శుభాకాంక్షలు తెలియజేసు కోవాలని,ఎప్పుడు కూడా హిందూ ముస్లిం అలాయి బలాయి కలుసు కుంటూ జీవితం అంతా సంతోషం గా కొనసాగాలి అని నేను కూడా భగవంతుని ప్రత్యేక అభినందనలు తెలియజేసుకుంటున్నా అని ఏసిపి మాధవి తెలిపారు. జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ రాష్ట్రంలో హిందూ ముస్లిం అన్న తమ్ముల్లాగా కొనసాగుతూ ఒకరి పండుగలకు మరొకరు వచ్చి శు భాకాంక్షలు ప్రతిసారి చెప్పుకుంటూ ఉంటాం అంతేతప్ప వేరే ఉద్దేశం మాకు ఉండదు ఒకరి పెళ్లిళ్లలో మరువకరు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేస్తూ అలాయి బలాయి చేసుకుంటూ ఉంటాం అని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రతి పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటాం అందరం కలిసి మెలిసి కరీంనగర్ జిల్లాలో అన్ని పండుగలకు జరుపుకుంటామని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలిపారు.

# ఆదివరాహస్వామి ఆలయానికి లక్ష రూపాయల విరాళం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్, మార్చి 20 :** కమాన్‌పూర్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు ఆదివరాహస్వామి ఆలయ అభివృద్ధి కోసం భక్తుల నుంచి విరాళాలు అందుతున్నాయి. ఈ క్రమంలో కరీంనగర్ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామానికి చెందిన గుజ్జ నివేదిత -- సుధాకర్ రావు దంపతులు రూ. 1,00,016(ఒక లక్ష 16 రూపాయలు)లను ఆలయ అభివృద్ధి నిమిత్తం విరాళంగా అందజేశారు. శు క్రవారం ఆలయాన్ని దర్శించుకున్న వారి కుటుంబం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక



పూజలు నిర్వహించి, అనంతరం విరాళాన్ని కమాన్‌పూర్ గ్రామ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ చేతికి అందజేశారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం పట్ల దాతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంగు సత్యనారా యణ గౌడ్ మాట్లాడుతూ, గుజ్జ నివేదిత -- సుధాకర్ రావు దంపతులు చూపిన సేవాభావం అభినందనీయం అని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి సామూహిక బాధ్యతగా ప్రతి భక్తుడు భావించాలని, ఇలాంటి దాతల సహకారంతోనే ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లగలమని తెలిపారు. ఇకమీదట కూడా భక్తులు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని, ఆలయా నికి అవసరమైన సదుపాయాల విస్తరణ లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పారదర్శక పాలనకు మార్గం - ధర్మవాణి కార్యక్రమం

**-ధర్మబద్ధమైన ఫిర్యాదులకు సత్వర పరిష్కారం - ధర్మవాణి లక్ష్యం**

**-దేవాదాయ శాఖలో ధర్మవాణి ఉద్యోగుల వినతులకు ప్రత్యక్ష పరిష్కారం**

**రామ కిష్టయ్య సంగన భట్ల**
**సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494**

తెలంగాణ దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిపాలనలో పారదర్శకత, స్పంద నాత్మకత, సమయపాలన అనే మూడు ప్రధాన సూత్రాలను బలపరిచే దిశగా డైరెక్టర్ హనుమంతరావు ఐ.ఏ.ఎస్. చేపట్టిన "ధర్మవాణి" కార్యక్రమం విశేష ప్రాధాన్యం సంతరించుకుంటోంది. ప్రభుత్వ యంత్రాంగంపై ప్రజల నమ్మ కాన్ని పెంపొందించడం, ముఖ్యంగా ఆలయాల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలకు ప్రత్యక్ష పరిష్కార మార్గం



కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం సమయోచిత నిర్ణయంగా భావించవచ్చు. ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి దేవాదాయ శాఖ కేంద్ర కార్యాలయంలో డైరెక్టర్ హనుమంతరావు స్వయంగా హాజరై, శాఖకు సంబంధించిన ఉద్యోగులు, అర్చకులు, భక్తులు లేదా ఇతర సంబంధిత వ్యక్తుల నుంచి ఫిర్యాదులు, వినతిపత్రాలు స్వీకరించడం ద్వారా పరిపాలనలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది. ఇటీవలి కాలంలో దేవాదాయ శాఖ పరిధిలోని ఆలయాల నిర్వహణ, భూసంబంధిత వివాదాలు, అర్చకుల సేవా నియమాలు, వేతనాల సమస్యలు, పదోన్నతులు, సేవా భద్రత వంటి అంశాలు ఎక్కువగా చర్చకు వస్తున్నాయి. అధికార స్థాయిలో ఫైళ్ల గుట్టలు పేరుకు పోవడం, సమ స్యల పరిష్కారంలో ఆలస్యం జరగడం, మధ్యవర్తుల ప్రమేయం పెరగడం వంటి సమస్యలు శాఖ ప్రతిష్ఠను దెబ్బతీసే పరిస్థితులు ఏర్పరిచాయి. ఈ నేపథ్యంలో 'ధర్మవాణి' వంటి కార్యక్రమం అవసర మనే భావన ఏర్పడింది. ప్రజా వినతి దినం తరహాలో ఉన్నప్పటికీ, ఆలయ పరిపాలనకు ప్రత్యేకంగా రూపుదిద్దు కున్న ఈ కార్యక్రమం సమస్యల పరిష్కారానికి నేరుగా ఉన్నతాధికారిని అందుబాటులోకి తీసుకురావడం ద్వారా విశిష్టతను సంపాదించింది. డైరెక్టర్ హనుమంత రావు ప్రకటించిన ప్రకారం, ఈ కార్య క్రమంలో అందిన ఫిర్యాదులను తక్షణ మే లేదా గరిష్టంగా వారం రోజుల్లో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటారు. శాఖ ప్రధాన కార్యాలయం, డిప్యూటీ కమిషనర్ (డీసీ), అసిస్టెంట్ కమిషనర్ (ఏసీ), ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈఓ) స్థాయిల్లో పరిష్కారం కావాల్సిన సమస్యలు పెండింగ్‌లో ఉంటే వాటిని సమీక్షించి తక్షణ చర్యలు చేపడతారు. ఈ విధానం ద్వారా సమస్యలు దిగువ స్థాయిల్లోనే పరిష్కారం కావడం, పైస్థాయికి అవసరం లేని భారాన్ని తగ్గించడం వంటి ప్రయోజనాలు కనిపిస్తున్నాయి. ఒకవేళ పరిష్కారం సాధ్యం కాని సమస్యలైతే, వాటి కారణాలను సంబంధిత వ్యక్తులకు స్పష్టంగా తెలియజేయడం కూడా ఈ కార్యక్రమంలోని పారదర్శకతను ప్రతి బింబిస్తుంది. దేవాదాయ శాఖ పరిధిలో తెలంగాణలో సుమారు 33 వేలకుపైగా దేవాలయాలు ఉన్నట్లు అంచనా. అర్చ కులు, ఉద్యోగులు కలిపి వేల సంఖ్యలో సేవలందిస్తున్నారు. గతంలో జిల్లా స్థాయి కార్యాలయాలకు వెళ్లా ల్సి రావడం, అక్కడి నుంచి రాష్ట్ర స్థాయి కి సమస్యలు చేరుకోవడానికి ఎక్కువ సమయం పట్టడంవంటివి సాధారణంగా జరిగేవి.

# రేపే ఈదుల్ ఫితర్ రమజాన్

**-ప్రేమను పంచండి.. స్వార్థాన్ని వీడండి**

**-సాలెహ్ నగర్ ఈద్గాలో ఉదయం 9:30కి ఈద్ నమాజ్**

**-ముస్లిం సమాజానికి ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ ఈద్-ఉల్-ఫితర్ సందేశం**



**కరీంనగర్, మార్చి 20 :** మారుతున్న నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రేమను పంచాలని.. స్వార్థాన్ని వీడాలని సాలెహ్ నగర్ ఈద్గాహ్ పెద్ద ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పిలుపునిచ్చారు. పవిత్ర రమజాన్ ఈదుల్ ఫితర్ సందర్భంగా ముస్లిం సమాజాన్ని ఉద్దేశించి శాంతి సందేశాన్ని ఇచ్చారు. శనివారం ఈదుల్ ఫితర్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు జరుపుకోవాలని కోరారు. పండుగ ఈద్ నమాజ్ ను ఆచరించాలన్నారు. ముస్లిమేతర స్నేహితులను ఇండ్లకు ఆహ్వానించి సేమియా పాయసం వడ్డించి, వారితో ఈద్ విశిష్టత వివరిస్తూ ఆనందం పంచుకోవాలని కోరారు. ఈద్ నమాజు కంటే ముందు ఫిత్రా దానాలు చెల్లించాలన్నారు. సమాజంలో మానవులమధ్య ప్రేమ, సమానత్వం, సోదరభావం ఐక్యత, సామరస్యం, పరస్పర అవగాహన పెంపొంచాలన్నారు. మానవులు పరస్పరం కలిసిమెలిసి ఉండాలని, ఒకరినొకరు అర్థం చేసుకోవాలని, మనసు లోని కల్మషాన్ని కడిగేసి, గుండెలనిండా ప్రేమను నింపుకోవాలని సూచించారు. ఎవరికి కష్టమొచ్చినా అందరూ బాధపడాలని, మన సంతోషంలో అందరినీ భాగస్వాములు చేయాలన్నారు. రమజాన్ మాసంలో అలవరచుకున్న ప్రేమ, సహనం, త్యాగం, పరోపకారం సుగుణాలను మిగతా పదకొండునెలల్లో కూడా ఆచరించాలన్నారు. దేవుడు మానవాళి పై కురిపించిన అనుగ్రహాలన్నిటిలో పవిత్రఖురాన్ అవతరణ గొప్ప అనుగ్రహమన్నారు. మానవుడి భౌతిక అవసరాలకోసం సృష్టిలో అనేక ఏర్పాట్లు చేసినదైవం,వారి పారలౌకిక సాఫల్యానికిఖురాన్ ద్వారా మార్గదర్శనం చేశాడని,రమజాన్ మాసంలో నెలరోజులపాటు ఉపవాస దీక్షలతో కూడినశిక్షణ ఇచ్చాడని చెప్పారు. రమజాన్‌లో అలవరచుకున్నక్రమశిక్షణ ను మిగతా జీవితంలో ఆచరించాలని తన సందేశంలో సూచించారు. ఉపవాసాలవల్ల పేదవారి ఆకలిబాధలు తెలు యన్నారు. సమాజంలోని పేదసాదల పట్ల బాధ్యతతో మసలుకో వాలనరు పరుల కష్టసుఖాల్లో పాలుపంచుకొని మేమున్నామన్న భరోసా కల్పించాలన్నారు. ప్రతిఒక్కరూ ధర్మాన్ని ఆచరించడానికి ప్రయత్నిస్తే చెడులు, దుర్మార్గాలు గణనీయంగా తగ్గిపోతాయన్నారు. ప్రేమ,పరోపకారం, సామరస్యానికి ప్రతీక అయిన రమజాన్ స్ఫూర్తి నిరంతరం కొనసాగాలని ఆకాంక్షించారు. కరీంనగర్ రేకుర్తి సాలెహ్‌నగర్ ఈద్గాలో ఉదయం 9:30 గంటలకు ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ను ఆచరిస్తామని తెలిపారు.

## కందుగులలో ప్రపంచ నీటి దినోత్సవం

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మార్చి 20 :** హుజురాబాద్ మండలం కందుగులలో బాలవికాస సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం నిర్వహించారు. కందుగుల జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. నీటిని పొదుపుగా వాడుకోవాలని నీటి నిల్వలను పెంచుకోవాలని నీటిని వృధా చేయకూడదని ఈ సందర్భంగా భక్తులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముప్పు మహేష్ మాట్లాడుతూ నీటిని వృధా చేయకుండా ప్రతి ఒక్కరూ పొదుపుగా వాడుకోవాలని అలాగే గ్రామంలో ఎక్కడైనా లీకేజీ ఉంటే వాటిని నేను సరి చేస్తానని నీటి నిల్వలను పెంచే కార్యక్రమాలను చేపడతానని చెప్పారు. బాలవికాస సంస్థ చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు బాగున్నాయని అలాగే ఒక్క రూపాయికే వాటర్ ఇస్తూ ఎంతోమంది నిరుపేదలకు సహాయం చేస్తున్నారని వారు చేసే పలు సేవా కార్యక్రమాలు బాగున్నాయని అన్ని సేవా సంస్థల యొక్క బాలవికాస సంస్థ చాలా పెద్దదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మంద సతీష్, వార్డు సభ్యులు అరుణ విజయ్, గ్రామ ప్రతినిధులు మార్త సాంబయ్య, స్కూల్ హెచ్ఎం సంజీవరెడ్డి, ఇన్చార్జి ఏ మమత, బాలవికాస కోఆర్డినేటర్స్ రజిత, హైమావతి, కళ్యాణి, మహిళలు, స్కూల్ విద్యార్థులు, నజీమా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

